# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

సోమవారం 4 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 4, 2023 | KHAMMAM | పేజీలు : 8 PAGES




భద్రాచలంలో విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ తాతా మధు

# తేట తెల్లంగా గెలుపు

- మూడో పర్యాయంలో వరించిన విజయం
- భద్రాచలం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంకట్రావు
- 5,719 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం

వైద్య సేవలు అందిస్తూ నిరంతరం అందుబాటులో ఉండే వ్యక్తికి భద్రాచలం ప్రజలు పట్టం కట్టారు. 2014లో రాజకీయాల్లోకి వచ్చిన తెల్లం మూడో పర్యాయంలో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యపై 5,719 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గత రెండు పర్యాయాలు కూడా బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కో సీటును మాత్రమే గెలుస్తూ వచ్చింది. 2014 ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి జలగం వెంకట్రావు, 2018 ఎన్నికల్లో ఖమ్మం నుంచి పువ్వాడ అజయ్‌కుమార్ మాత్రమే బీఆర్ఎస్ తరపున విజయం సాధించారు. అదే ఆనవాయితీ ఈసారి కూడా కొనసాగింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో భద్రాచలం నియోజకవర్గం నుంచి బరిలో దిగిన డాక్టర్ తెల్లం వెంకట్రావు.. ఈ ఎన్నికల్లో గెలుపొందారు. – భద్రాచలం, డిసెంబర్ 3

-లోపలి పేజీల్లో..

## ఉమ్మడి జిల్లా పరిధిలోని పదింట్లో ఎనిమిది స్థానాలు 'హస్త'గతం



**తుమ్మల నాగేశ్వరరావు**
నియోజకవర్గం: ఖమ్మం
పార్టీ : కాంగ్రెస్
మెజార్టీ : 49,381



**తెల్లం వెంకట్రావు**
నియోజకవర్గం: భద్రాచలం
పార్టీ : బీఆర్ఎస్
మెజార్టీ : 5,719



**మల్లు భట్టివిక్రమార్క**
నియోజకవర్గం: మధిర
పార్టీ : కాంగ్రెస్
మెజార్టీ : 35,452



**కోరం కనకయ్య**
నియోజకవర్గం: ఇల్లెందు
పార్టీ : కాంగ్రెస్
మెజార్టీ : 57,309



**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
నియోజకవర్గం: పాలేరు
పార్టీ : కాంగ్రెస్
మెజార్టీ : 56,478



**పాయం వెంకటేశ్వర్లు**
నియోజకవర్గం: పినపాక
పార్టీ : కాంగ్రెస్
మెజార్టీ : 34,506



**మాలోతు రాందాస్**
నియోజకవర్గం: వైరా
పార్టీ : కాంగ్రెస్
మెజార్టీ : 33,045



**కూనంనేని సాంబశివరావు**
నియోజకవర్గం: కొత్తగూడెం
పార్టీ : సీపీఐ
(కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి)
మెజార్టీ : 26,547



**మట్టా రాగమయి**
నియోజకవర్గం: సత్తుపల్లి
పార్టీ : కాంగ్రెస్
మెజార్టీ : 19,463



**జారే ఆదినారాయణ**
నియోజకవర్గం: అశ్వారావుపేట
పార్టీ : కాంగ్రెస్
మెజార్టీ : 28,905

-మధ్య పేజీలో..

# కాంగ్రెస్ విజయం

- కొత్తగూడెంలోనూ ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థి 'కూనంనేని'దే విక్టరీ
- ఒక్క భద్రాచలంలోనే బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపు
- ఉదయం 8 నుంచి సాయంత్రం వరకు కొనసాగిన లెక్కింపు ప్రక్రియ

ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని పది శాసనసభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో విజయం సాధించగా.. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కూడా గెలిచారు. భద్రాచలం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపొందారు. ఖమ్మం జిల్లా పరిధిలోని ఐదు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఖమ్మం రూరల్ మండల పరిధిలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల లెక్కింపు పాల్వంచలోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగింది. ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగింది. తొలుత ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. ఒక్క ఖమ్మం నియోజకవర్గంలోనే 5 వేలకు పైగా పోస్టల్ బ్యాలెట్లు ఉండడంతో మధ్యాహ్నం వరకు సిబ్బంది వాటినే లెక్కించారు. సాధారణ ఓట్ల లెక్కింపులో ఒక్క రౌండ్ మినహా దాదాపు అన్ని రౌండ్లలోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఆధిక్యత కొనసాగింది.

– ఖమ్మం, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# అనుక్షణం.. ఉత్కంఠ

- పది నియోజకవర్గాల పరిధిలో తేలిన 'ప్రజాతీర్పు'
- రెండు చోట్లా ప్రశాంతంగా ఓట్ల లెక్కింపు
- లెక్కింపు ప్రక్రియను ఆసక్తిగా గమనించిన అభ్యర్థులు
- కొందరు ఓటమిని ముందే అంచనా వేసి బయటకు..
- కేంద్రాలను పరిశీలించిన ఉభయ జిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, ప్రియాంక
- ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీస్ బందోబస్తు

-మధ్య పేజీలో..



లెక్కింపు కేంద్రంలో కలెక్టర్ గౌతమ్, సీపీ విష్ణు ఎస్ వారియర్



పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తున్న సిబ్బంది